నిషేధిత నల్లబెల్లం, స్పటిక పట్టివేత

ఆమనగల్లు, నవంబరు 11, ప్రభాతవార్త: ఆమనగల్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు చేపట్టిన తనిఖీలలో పెద్దఎత్తున నిషేధిత నల్లబెల్లం, స్పటిక పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో కడ్తాల్ టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో 120 కేజీల నల్లబెల్లం, 120 కేజీల పట్టిక నిషేధిత పదార్థాలు దొరికాయి. దీనికి సంబంధించిన వివరాలను ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ విలేకరులకు వెల్ళడించారు. హైదరాబాద్ నగరం నుండి సారా తయారికి వినియోగించే నల్లబెల్లం, పట్టిక పదార్థాలను ప్రత్యేక వాహనంలో ఆమనగల్లు వైపు తరలిస్తున్నట్లు సమాచారం రాగా, అప్రమత్తతతో మెలిగి కడ్తాల్ టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. టిజి 07 యు 2571 వాహనంపై అనుమానంతో తనిఖీలు చేశామని చెప్పారు. వాహనం ట్రాలీలో 30 కేజీల చొప్పున 4 బ్యాగులతో 120 కేజీల నల్లబెల్లం కనిపించిందని, అలాగే అదే వాహనాన్ని క్షుణ్ణంగా మిగతా 2లో

పట్టుబడిన నిందితులను హాజరుపరిచిన ఎక్సైజ్‌శాఖ పోలీసులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం

కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం

వికారాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో అ నుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే మిగతా 2లో

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

వేటకు వెళ్లి వస్తుండగా కరెంటు కాటు

ఒకరు మృతి

మోమిన్‌పేట్, నవంబరు 11, ప్రభాతవార్త : మొక్కజొన్న పంటను అడవి జంతువుల నుండి కాపా డుకోవడానికి పొలం చుట్టూ విద్యుత్ తీగలు వేయగా ప్రమాద వశాత్తు పంటపొలం వద్ద విద్యుత్ తీగలు తగిలి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మోమిన్ పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు మిగతా 2లో

గ్రామాల్లో చలి మంటలు

పడిపోతున్న ఉష్ణోగ్రత - మూగజీవాలు సైతం గజగజ

మోమిన్‌పేట్, నవంబరు 11, ప్రభాతవార్త : మండలంలో ఇటీవల వరకూ వరుణుడి ఉరుములు, అకస్మాత్తుగా కుండపోతతో దడ పుట్టించి చూపిం చిన వాతావరణం ఇప్పుడు చలిగాలుల ఎంట్రీతో చుక్కలు చూపిస్తోంది. ఆదివారం రాత్రి నుంచే మోమిన్ పేట ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. వాతావరణంలో ఉష్ణోగ్రత మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. రోజురోజుకు చలి పంజా విసురుతోంది. చలి పెరగడంతో ఎక్కడికక్కడ చలిమంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. మూగజీవాలు సైతం చలిమంటలు వద్ద సేద తీరుతున్నాయి. ఉన్ని దుస్తులు వేసు కుంటే గాని బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. ద్రోణి కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. దీంతో ప్రస్తుత సీజన్లో ప్రజలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గ్రామాల్లో చీకటి పడితే చాలు చలిగాలుల తీవ్రత ఎక్కువవుతున్నాయి.

బాలవికాసలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి కొండా సురేఖ

రాంపల్లిదాయరలో సామాజిక వ్యాపార సమ్మిట్

మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభం

భారతీయులతోపాటు 40 మంది విదేశీయులూ భాగస్వామ్యం

కీసర, నవంబరు11, ప్రభాతవార్త : బాలవికాస సెంటర్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిల్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక వ్యాపార సమ్మిట్ ఇంపల్స్ 2025 కార్యక్రమం నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లిదాయరలోని బాలవికాస సెంటర్ ఫర్ సోషల్ అండ్ రెస్పాన్సిబిల్ బిజినెస్ (సిఎస్ఆర్‌బి) ప్రాంగణంలో పర్యావరణ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. బాలవికాస వ్యవస్థాపకులు బాలతెరిసా, ఆంద్రే జింగ్రెస్ దంపతులు కెనెడా నుండి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ వ్యాపారంలో ప్రైవేటు సంస్థలు కేవలం లాభాపేక్ష కోసం మాత్రమే వ్యాపారాలు చేస్తున్నాయని వారి ఆలోచనలో మార్పు కోసం సామాజిక కోణంలో వ్యాపారాన్ని ఎలా చేయాలో నేర్పించడానికి 2013లో సిఎస్ఆర్‌బిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమాజంలో సమస్యలను తీర్చే విధంగా ఇంపల్స్ 2025 తీసుకెళ్లడం ఆనందంగా ఉందన్నారు. కేవలం భారతీయులతోనే కాకుండా 40 మంది విదేశీయులతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం ద్వారా ఒకరి ఆలోచనలు మరొకరు పంచుకునే విధంగా ఒకరి నాగరికత మరొకరు తెలుసుకునే విదంగా ఉంటుందన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తనకు మిగతా 2లో

అశ్రు నివాళి

అంతిమయాత్రలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

- అందెశ్రీకి ఘట్‌కేసర్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- కుటుంబసభ్యులకు సిఎం ఓదార్పు
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని భరోసా
- కడసారి వీడ్కోలుకు భారీగా తరలి వచ్చిన రాజకీయ, ప్రజా పక్షాల నేతలు

అందెశ్రీ భౌతిక కాయం వద్ద రోధిస్తున్న భార్య, కుమార్తెలు

అందెశ్రీకి గేయాలాపనతో వీడ్కోలు పలుకుతున్న విమలక్క

కడసారి ప్రయాణలో డప్పు కళాకారుల వీడ్కోలు దృశ్యం

ఘట్‌కేసర్, నవంబరు 11, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో మంగళవారం కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు అందెశ్రీ అంత్యక్రియల్లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. లాలగూడలోని ఆయన నివాసం నుంచి కుటుంబసభ్యులు అంతిమయాత్ర వాహనంలో ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటికి ఉదయం 10 గంటలకు తీసుకువచ్చారు. అందెశ్రీ బంధువులు, అభిమానులు, నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో వచ్చి ఆయన పార్థికదేహాన్ని సందర్శించి పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తి కాకుండానే అందెశ్రీ మృతి చెందడంపై భార్య, పిల్లలు బోరున విలపించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌కు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎస్‌సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్, మాజీ రాజ్యసభసభ్యులు వి.హనుమంతరావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు వచ్చి అందెశ్రీ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ భార్య మల్లుబాయి, కూతుళ్లు వెన్నెల, వక్కులమ్మ, వేకువ, కుమారుడు దత్తసాయి, బంధువులు, ఆప్తులు పార్థివదేహం వాహనంలో ఉన్నారు. కుటుంబసభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంతిమయాత్ర ఉదయం 12 గంటలకు ఇంటి నుంచి ప్రారంభం కాగా ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో అభిమానులు, కళాకారుల బృందాలు పాటలు పాడుతూ డప్పుశబ్దాలతో అందెశ్రీ అమర్‌హై అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు. మంత్రులు అడ్లూరి, జూపల్లి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు స్మృతివనం వరకు నడిచారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు సీఎం, విఐపిల రాకతో ఎప్పటికప్పుడు పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. అంతిమయాత్ర శివారెడ్డిగూడ దాటగానే రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు కూడా రాగా డానో కంపెనీ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి వాహనం ముందు నడిచారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరలో ఏర్పాటు చేసిన అందెశ్రీ స్మృతివనంలో కుటుంబ ఆచారం ప్రకారం ఆయన కుమారుడు దత్తసాయి మధ్యాహ్నం 1:30 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈసందర్భంగా అందెశ్రీ మృతికి సంతాపంగా రెండు నిముషాలు అందరూ మౌనం పాటించారు. ప్రభుత్వ లాంఛనాల మేరకు పోలీసులు మూడురౌండ్లు గాలిలోకి గాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు చుట్టూ తిరుగుతూ పాడె మోశారు. సమాధి గుంతలో ఉప్పు వేసి ఖననం అనంతరం పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అందెశ్రీ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, గాయకుడు ఏవూరి సోమన్న బృందం అందెశ్రీపై పాటలు పాడారు. జనగాం జిల్లా మద్దూరు మండలం రేపర్తి అందెశ్రీ స్వగ్రామం నుంచి వచ్చిన బంధువులను అంత్యక్రియల స్థలం వద్దకు వెళ్లకుండా చివరిచూపు చూడకుండా పోలీసులు అడ్డుకున్నారని వారు నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా మిగతా 2లో



షాద్‌నగర్‌లో కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న అదనపు కలెక్టర్

ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దు

గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలి

పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియ వేగవంతం

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం

షాద్‌నగర్, నవంబరు 11, ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. షాద్ నగర్‌లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మంగళవారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన నిల్వల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి, పత్తి కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చుడాలని సూచించారు. రైస్ మిల్లులకు ఎన్ని లోడ్‌ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్‌లు తది తర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు మిగతా 2లో

పదేళ్ల తర్వాత తడాఖా..

ఖోఖో స్టేట్ ఛాంపియన్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు

ద్వితీయ స్థానంలో మహిళా జట్టు

శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త : రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో (ఖోఖో) ఛాంపియన్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు రాణించి కప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా మహిళల ఖోఖో పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి కప్‌లను అందుకుంది. మంగళవారం ఈ విషయాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.మంజుల, తోట జయప్రకాశ్ తెలియజేశారు. ఈ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఖోఖో క్రీడాకారుల కోచ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో సంఘం ఉపాధ్యక్షులు గుర్రం సత్తిరెడ్డి సంతోషం మిగతా 2లో

కప్‌ను అందుకుంటున్న పురుషుల జట్టు

వికారాబాద్‌లో హై అలర్ట్

ఢిల్లీ ఉగ్రదాడి ఘటనతో జిల్లాలో పోలీసులు అప్రమత్తం

రైల్వే, బస్‌స్టేషన్లలో ముమ్మర తనిఖీలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఢిల్లీ ఉగ్రదాడి సంఘటన దేశాన్ని ఒక్కసారిగా కలవరానికి గురి చేసింది. దేశ రాజధానిలో కట్టు దిట్టమైన భద్రతా వ్యవస్థలు ఉన్నా ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడటం పట్ల ప్రజలు ఉలిక్కి పడ్డారు. హైదరాబాద్ మూలాలపై నిఘా సంస్థలు ఆరా తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా పోలీసులూ అప్రమత్తమయ్యారు. ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బస్, రైల్వేస్టేషన్లలో సోమవారం అర్ధరాత్రి వరకూ ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తెల్లవారు జామున కూడా అనేక ప్రాంతాలలో పోలీసులు విధులు నిర్వహించారు. వాహనాల తనిఖీలను మరింత పెంచారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. ఎక్కడా ఘర్షణలకు ఆస్కారం ఇవ్వకుండా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అసాంఘిక శక్తుల కదలికలపై ఫోకస్ పెట్టారు. దేశంలోని పలు ప్రధాన నగరాలకు వికారాబాద్, తాండూరు మీదుగా రైలుమార్గం ఉన్నది. పలు ముఖ్యమైన రైళ్ల రాకపోకలపై దృష్టి సారించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సాయుధ బలగాలు అప్రమత్తమైనాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేదని ఎస్పీ అన్నారు. అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 1200 మంది పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. అందులో సివిల్, ఆర్మ్డ్ రిజర్వు బలగాలు ఉన్నట్లు చెప్పారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంయమనం పాటించాలని ఎస్పీ నారాయణరెడ్డి వివరించారు. వికారాబాద్ పట్టణంలోని రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్ మొదలగు పలు ప్రాంతాలలో శాంతిభద్రతల దృష్ట్యా బాంబ్ స్క్వాడ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది. అక్కడున్న ప్రజల తో మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు కానీ వస్తువులు కానీ అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100కి గాని సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రైల్వేస్టేషన్‌లో బాంబ్‌స్క్వాడ్ తనిఖీల దృశ్యం

విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

దేశ భవిష్యత్తును మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త : దేశ భవిష్యత్తు ను మార్చ గల శక్తి విద్యకు మాత్రమే ఉందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల లో జాతీయ విద్య, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరికి విద్య అందాలి, అందరూ చదువుకోవాలి అనేదే జాతీయ విద్య దినోత్సవ

నిధులిస్తున్నా నీరసమేనా!

షాద్‌నగర్ మున్సిపాల్టీలో పెద్ద ఎత్తున సిసి రోడ్ల పనులు నాణ్యతా ప్రమాణాలకు తిలోదకం ఇస్తున్న కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యం

షాద్‌నగర్, నవంబరు 11, ప్రభాతవార్త : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా సీసీ రోడ్లకు ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఇస్తుంటే వాటిని సద్వినియోగం చేయటంతో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినప్పుడు మున్సిపాలిటీకి చెందిన ఏఈ, కానీ వర్క్ ఇన్స్‌పెక్టర్లు పరిశీలించడం లేదని ఆరోపిస్తున్నారు. కార్మికులు ఇష్టానుసారంగా రోడ్లు నిర్మాణం చేస్తున్నారని, వర్షపు నీరు వెళ్లేందుకు వీలులేకుండా కొన్ని కాలనీలలో పనులు జరుగుతున్నాయని మండిపడుతున్నారు. పట్టణంలో నిర్మిస్తున్న రహదారుల క్యూరింగ్ సరిగ్గా చేయడంలేదని పలు కాలనీలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమల మెఘా టౌన్ షిప్ కాలనీలో గత అయిదు రోజుల క్రితం సీసీ రోడ్డు వేశారు. కానీ, దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు. సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది. ఇంత వరకు రోడ్డు వేసి రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగక పోవడంతో.. రోడ్డు వేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు వేసి నిరక్ష్యంగా వదిలేశారు. పట్టణంలో వేసిన సీసీ రోడ్లపై మున్సిపల్ శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకుండా నిరక్ష్యంగా వదిలేశారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉంటే కాలనీలో కొంత భాగం రోడ్డుపై కట్టలు కట్టారు కానీ నీటిని పట్టలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో పట్టణంలో కొత్తగా వేసిన సీసీ రోడ్లు మూణ్ణాళ్ల ముచ్చటగానే మారనున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సీడీ,ఏంఏ, ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం ఈఎన్‌సీ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు ధీనంగా వేడుకుంటున్నారు.

రోడ్డు వేసి నీళ్లు పెట్టకుండా వదిలేసిన దృశ్యం

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్

ప్రారంభించిన ఎసిపి లక్ష్మీనారాయణ

షాద్‌నగర్, నవంబరు 11, ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిభా పూలే సోషల్ వెల్ఫేర్ సొజన్యంతో చటాన్ పల్లి వద్ద ఉన్న బాలుర హాస్టల్‌లో డిస్ట్రిక్ట్ లేవల్ స్పోర్ట్స్ గేమ్స్ అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ప్రిన్సిపాల్ ప్రీతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్, మండల విద్యా వనరుల అభివృద్ధి శాఖ అధికారి చంద్రశేఖర్, బీసీ సేన జిల్లా అధ్యక్షులు గడ్డం(సదర్)శ్రీనివాస్ యాదవ్, హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కవాతు నిర్వహించారు. అనంతరం ఎంఈవోతో కలిసి ప్రిన్సిపాల్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. మిగతా 2లో

ఆజాద్‌కు నివాళులు అర్పించిన..డిఆర్‌ఓ హరిప్రియ

ఆజాద్ జయంతి సందర్భంగ నివాళులు అర్పించిన డిఆర్ఓ హరిప్రియ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ అధికారులు,సిబ్బంది దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త: భారత రత్న, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటంకు మేడ్చల్ జిల్లా డిఆర్ఓ హరిప్రియ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి సందర్భంగా ఆమెతో పాటు పలువురు అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న, తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి.

పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. షాద్‌నగర్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మంగళవారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన నిల్వల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి, పత్తి కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చుడాలని సూచించారు. రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్ లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. 17 శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఫార్మా సిటీ భూముల్లో పండించిన పంటలు ఈ సంవత్సరం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. రాఘవేంద్ర కాటన్ మిల్లును తనిఖీ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వనజాత, డిఎంఓ హరీష్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, మార్క్ ఫెడ్ డీ.ఎం కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

రాంపల్లిదాయరలో సామాజిక వ్యాపార సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

గత 30 సంవత్సరాలుగా బాలవికాసతో మంచి సంబంధం ఉందన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను రూపు మాపడానికి ఒకే వేదిక పైకి సామాజిక వ్యాపార ఆలోచనలు ఉన్న వారిని ఇన్వెస్టర్లను వివిధ రంగాల ఇన్సిట్యూషన్‌లను తీసుకురావడం గొప్ప విషయమన్నారు. దేశ వ్యాప్తంగా 7 వేల గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలతో సేవలందిస్తున్న బాలవికాసను అభినందించారు. పరిశ్రమలతో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం అనే కార్యక్రమం ద్వారా తీసుకుంటోందన్నారు. గత రెండు ఏళ్లలో 36 లక్షల మొక్కలను నాటడం జరిగిందన్నారు. సమాజంలో సమస్యలను రూపుమాపడానికి అట్టడుగు గ్రామీణ ప్రాంతాల ఆలోచనలకు పదును పెడుతూ వారి ఆలోచనల ద్వారా సమాజంలో వేల మందికి ఉపయోగపడే ఒక వేదికను రూపొందించడం చాలా గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించి సామాజిక సంక్షేమాన్ని పెంపొందించడంలో కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నామన్నారు. సమాజాభివృద్ధికి కట్టుబడి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇలాంటి సామాజిక దృక్పథంతో చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. నూతన పెట్టుబడులకు అన్ని రకాల సహయ సహకారాలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి మాట్లాడుతూ బాలవికాస 46 సంవత్సరాలుగా చేస్తున్న వివిద కార్యక్రమాల గూర్చి వివరించగం జరిగింది. నూతన ఆవిష్కరణలు ఆదాయాన్ని సమకూర్చే కంటే సమాజంలో సమస్యలను తీర్చే విదంగా ఉండాలన్నారు. యువత ఉద్యోగాలు చేయడం కంటే ఉద్యోగాలు సృష్టించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఏ ప్రభుత్వం ద్వారా కాదని ఇలాంటి ఆలోచనలతో ఉన్న వారికి ప్రభుత్వం నుండి సహయ సహకారాలు అందిస్తే కొంతమందికి ఉపాధితో పాటు సమాజంలో ఒక సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి కొండా సురేఖకి విన్నవించారు. అనంతరం వివిద ప్రాంతాల నుండి వచ్చిన ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు, ఇంక్యుబేటర్లు మెంటార్‌లతో సహ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఓత్సాహికులు రోజంతా వివిద ప్యానెల్ చర్చలు, ఇంటరాక్ట్ వర్క్‌షాప్‌లలో ఈవెంట్‌లో పాల్గొన్నారు. 60 వివిద రకాల సోషల్ స్టార్టప్‌లు తమ సామాజిక ఆవిష్కరణలు, ఉత్పత్తులు సేవలను ప్రదర్శించాయి. ఇందులో భాగంగా మైనింగ్ కార్మికుల కోసం భద్రతా పరికరాలు, డిజిటల్ అక్షరాస్యతను మెరుగుపరచడం పిల్లలలో సామాజిక భావోద్వేగ మేదస్సును మెరుగుపరిచే విద్యా ఆవిష్కరణలు, వైకల్యాలున్న వ్యక్తుల కోసం సహాయక పరికరాలు కదలలేని స్థితిలో ఉన్న వారికి ఆరోగ్య పరిస్థితులు చూసి పరికరాలు, స్థిరమైన సామాజిక మార్పుకు దోహదపడే విదంగా అనేక ఆవిష్కరణలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సెల్ఓ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ హండే. డబ్ల్యూఈ హాట్ సిఈఓ సీతా పల్లచోళ్ల, బిఎఫ్ఐఎల్ సిఎస్ఆర్ హెడ్ కిషోర్ సాంబాశివం, జర్మనీ ప్రతినిధి సెబాస్టియన్ సిఎస్ఆర్‌బి డైరెక్టర్ రాహుల్ భరద్వాజ్, పిడిటిసి డైరెక్టర్ సునీతా రెడ్డి, బాలవికాస మేనేజర్లు విజేందర్, లతా, తిరుపతి, మంజుల, శివరాం, శోభా, మోసెస్, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి పొరపాట్లకూ తావివ్వద్దు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. 17 శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఫార్మా సిటీ భూముల్లో పండించిన పంటలు ఈ సంవత్సరం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. రాఘవేంద్ర కాటన్ మిల్లును తనిఖీ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.. అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వనజాత, డిఎంఓ హరీష్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, మార్క్ ఫెడ్ డీ.ఎం కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

నిషేధిత నల్లబెల్లం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వెతకగా ఇతర బస్తాల మధ్య 40 కేజిల చొప్పున 3 బ్యాగులలో మొత్తం 120 కేజిల పట్టిక లభించిందని సిఐ బద్యనాథ్ చౌహాన్ వివరించారు. ఈమేరకు ఎక్సజ్‌శాఖ చట్టం ప్రకారం ఇద్దరు వ్యక్తులు ఎం. ప్రవీణ్, ఎం. బిచ్యలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా నల్లబెల్లం, పట్టికతోపాటు ఆటో, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెళ్ళడించారు. తనిఖీల్లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు కళ్లెం

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకుంటామని, అ నుమతి లేని వాహనాల ు తప్పని సరిగా సీజ్ చేయాలనీ సంబందిత అధికారుల ు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవె న్యూ శాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డీఆర్ఓ మంగీలాల్, ఎడి మైన్స్ సత్యనారాయణ, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఇరిగేషన్ ఈఈ అశోక్, గ్రౌండ్ వాటర్ రవి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌లో బంగారం చోరీ

అత్తాపూర్ నవంబరు 11, ప్రభాతవార్త : ఓ అపార్ట్‌మెంట్‌లో దొంగలు చోరబడి దోచుకెళ్లిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకా రం...రాజేంద్రనగర్ పరిధిలోని హైదర్ గూడ లో పిజెఆర్ అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులో పలువురు దొంగలు చోరబడ్డి ఇంట్లో ఉన్న బంగారం దోచుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.

ఉప్పొంగిన భావోద్వేగం

కడసారి చూపుకోసం...అందెశ్రీ అంతియ యాత్రకు తరలి వచ్చిన అభిమాన సదోహం

(ప్రభాతవార్త-రంగారెడ్డి ప్రతినిధి)

తెలంగాణ జాతీయ గీత రచయిత అందెశ్రీ అకాల మరణంతో రచయితలు, కవులు, కళాకారులు, గాయకులు రాజకీయ నాయకులు విషాదంలో మునిగిపోయారు. సాహితీ రంగంలో తెలంగాణ పోరాటంలో అలుపెరుగని యోధుడిగా నిరంతరము బడుగు బలహీన వర్గాల కోసం తన రచనలతో సమాజాన్ని ఉత్తేజపరిచిన మహోన్నతుడు అందెశ్రీ అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. ఆయన అంత్య క్రియకులకు ఉభయ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మేధావులు కవులు కళాకారులు గాయకులు , విద్యావేత్తలు ప్రొఫెసర్లు కడసారి ఆయన అంతిమ క్రియల్లో పాల్గొని ఆయనకు ఘన నివాళులు వీడ్కోలు పలికారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందె శ్రీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అందెశ్రీ పాడే మోసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. అందె శ్రీ అంతిమయాత్ర మంగళవారం ఉదయం తన నివాసం నుంచి అశేష జనవాయిని మధ్యన అభిమానుల తో ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువు రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు, పాలువురు సామాజిక ఉద్యమ నేతలు పలువురు రచయితల సంఘాల నేతలు దళిత సంఘాల నేతలు ఈ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అందెశ్రీ బొంద చుట్టూ ఐదుసార్లు పాడె మోసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని చూసి కవులు, కళాకారులు కుటుంబ సభ్యులు దుఃఖంతో ఉద్వేగానికి గురైనట్లు కనిపించారు. ఆయన ర్యాలీలో ఒకే ఒకడు అన్నట్లుగా తన ప్రత్యేక పోలీస్ బలగాలను ఛేదించుకుంటూ ఒకసారిగా పరుగు పరుగున వెళ్లి ఆయన అంతిమయాత్రలో పాల్గొని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరము ఒక కిలోమీటర్ పొడవున ఆయన అంతిమయాత్రలో పాదయాత్రగా ముందుకు సాగారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటకశాఖ, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, వి. హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీలు, ఉద్యమ నేతలు, తెలంగాణ పోరాట యోధులు, ఆయా రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు, మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్షాలు, బిజెపి పార్టీలకు చెందిన పలువురు ఉద్యమ నేతలు ఆయనకు కడసారి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

అందెశ్రీకి అశ్రు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు వివిధ భద్రతా దళాలతో నలువైపులా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అంత్యక్రియలకు ముందు స్థలాన్ని డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీ చేశారు. అంత్యక్రియలు పూర్తి కాగానే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ సేవలను కొనియాడారు. ఆయన కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, స్మృతివనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్రం అందెశ్రీకి పద్మశ్రీ పురస్కారం ఇచ్చేలా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ చూపాలని కోరారు. అందెశ్రీ ఉద్యానవనంగా అభివృద్ధి చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ-జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధ్‌బాబు, రెవెన్యూ, పౌరసంబధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు-ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల, జిల్లా కలెక్టర్ మనుచూదరి, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేంధర్‌రెడ్డి, రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎస్‌సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రతీమ్, బాషాసాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, మహిళా కమీషన్ సభ్యురాలు పద్మజా, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహశీల్దార్ బి.చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ పి.రాజేశ్‌గౌడ్, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండలరెడ్డి, మేకల శివారెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మార్కెట్ కమిటటీ డైరక్టర్ మచ్చేంధర్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, కళాకారులు ఎన్‌వై.అశోక్, ఒగ్గు రవి, సోమ్లనాయక్, ప్రణయ్, రాజ్‌కుమార్, అందె భాస్కర్, జయరాజ్, సోసైటీ డైరక్టర్లు ధర్మారెడ్డి, లక్ష్మారెడ్డి, అందెశ్రీ మిత్రులు జంపాల రమేశ్, పిట్టల శ్రీశైలం, జీవన్‌రెడ్డి, పద్మారావు, వెంకటనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు, కళాకారులు, నాయకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

అంత్యక్రియల ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి, విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్‌లో బందోబస్తును వర్యవేక్షిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు

దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశమన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ దేశ విద్యా విదాన రూపకల్పనలో క్రియాశీల పాత్ర ను పోషించారని సభాపతి తెలిపారు. విద్యతోనే దేశం, సమాజం కూడా అభివృద్ధి చెందుతాయనే లక్ష్యంతో అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి అనేక ఆధునిక సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. దేశంలో ఐఐటి ల ు స్థాపించి ఆధునిక విద్యకు శ్రీకారం చిట్టిన మహా వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఆదర్శంగా ఉన్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలలో ఎనిమిది లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మానవత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజ నం అందుతుందని, ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారని సేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమని స్పీకర్ అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్ట మొదటిసారి విద్యా కమిషన్ నియమించడంతో పాటు యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని స్పీకర్ తెలిపారు. హైదరాబాద్ లోని పాతబస్తీ మీదుగా మెట్రో రైలు ఏర్పాటు చేసే ప ులు ప్రారంభించిన క్రమంలో ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ అని తెలియజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ లో మైనార్టీ గురుకుల పాఠశాలకు 5 ఎకరాల స్థలం కేటాయిం చాలని జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ, నిర్మాణ ప నులకు సంబంధించి నిధుల ు మంజూరు చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునే దిశగా కృషి చేయాలన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. దేశ నిర్మాణానికి అసలైన బలం విద్య మాత్రమేనని గ్రహించిన ఆయన ఐఐటీల ు స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆజాద్ స్థాపించిన ఐఐటీ లోనే విద్య ను అభ్యసించానని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు మెరిటోరియల్ సర్టిఫికెట్లు, మెమెంటోల ు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతి చేతుల మీదుగా అందజేశారు.

పదేళ్ల తర్వాత తడాఖా

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేసి వారిని అభినందించారు. ఈ నెల 7వ తేదీ నుంచి 9వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి 58వ సీనియర్ ఖోఖో పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్ బెస్ట్ డిపెండర్ అవార్డుకు గున్న సుధీర్‌కుమార్, కొమరం భీమ్ అవార్డుకు జానకిరామ్ ఎంపికైనట్లు వారు తెలిపారు. అయితే మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రౌండ్‌లో క్రీడాకారులకు 10రోజుల పాటు ఖోఖో శిక్షణా శిబిరం నిర్వహించటం వీరు పెద్దపల్లి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టు ప్రథమ స్థానాన్ని దక్కించుకోవటం ఈ శిక్షణా విజయానికి నాంది పలికిందని వారు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ జట్టులో తూంకుంట మున్సిపాల్టీకి చెందిన జైహింద్ ఖోఖో క్లబ్ నుంచి 8మంది క్రీడాకారులు పాల్గొని మొదటి స్థానంలో నిలిపినందుకు సీనియర్ క్రీడాకారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగ తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉమ్మడి శామీర్‌పేట మండల యుటిఎఫ్ అధ్యక్షులు తిరుమలేశ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ క్రీడాకారులు రఘువ ర్ధన్‌గౌడ్, సందీప్‌గౌడ్, వినోద్‌కుమార్, సోమేశ్, సీని యర్ క్రీడాకారులు జట్టు సభ్యులను అభినందించారు.

వేటకు వెళ్లి వస్తుండగా కరెంటు కాటు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపిన వివరాల మేరకు కర్నూలు జిల్లా దేవరకొండ మండలం నేలతలమారి గ్రామానికి చెందిన ముట్టిబోయ రామకృష్ణ కుటుంబీకులు గత సంవత్సరం కాలంగా మోమిన్ పేట్ మండలం గోవిందాపురం గ్రామ పరిధిలోని ఓ ఫాంహౌస్ లో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో రామకృష్ణ (40) అతని తమ్ముడు ముని రంగడు (35) ఇద్దరు కలిసి షికారు, వేట నిమిత్తం వెళ్ళారు. ఈ క్రమంలో గోవిందాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 68, వ్యవసాయ పొలంలో మొక్క జొన్న పంట రక్షణ కొరకు పొలం చుట్టూ విద్యుత్ తీగలు చుట్టి విద్యుత్ సరఫరా వేశారు. ఇట్టి పొలాన్ని ఎన్కతల గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయిస్తున్నాడు. షికారు కొరకు వెళ్ళిన రామకృష్ణ, మునిరంగడు కలిసి సోమవారం రాత్రి విద్యుత్ తీగలు చూసుకోకుండా వెళ్తున్న క్రమంలో మునిరంగడు రెండు కాళ్ళు తీగలకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇట్టి విషయాన్ని మృతుడి అన్న రామకృష్ణ మంగళవారం ఉదయం పోలీసుస్టేషన్ యందు ఫిర్యాదు చేయగా... ఇట్టి విషయమై మోమిన్ పేట్ సీఐ వెంకట్ వెంటనే స్పందించి జంతువులకైనా, మనుషులకైనా ప్రమాదమని, ప్రభుత్వ అ నుమతులు లేకుండా, ఎలాంటి కాపలా గాని సమా చారం లేకుండా అక్రమంగా విద్యుత్ సరఫరా అమర్చిన కౌలుదారు గోపాల్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ తెలిపారు.

అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆటలలో గెలుపోటములు సహజమని విజేతలైన క్రీడాకారులు మరింత ముందుకు వెళ్లాలని, ఓడిన

వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

ప్రభుత్వ నిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
నందిగామ ఎంపిడిఓ సుమతి పిలుపు

నందిగామ, నవంబరు 11, ప్రభాతవార్త: నందిగామలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తుందని దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని ఎంపీడీవో సుమతి తెలిపారు.

నందిగామ, అంతిరెడ్డి గూడ గ్రామపం చాయతీల్లో సుమారు 69 ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఆయా గ్రామాల్లో ఇందిర మైండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మిగత లబ్ధిదారులందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన తమ సొంతింటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ళకు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత, అధిక ధరలతో లబ్ధిదారులపై భారం పడుతుండడంతో నిర్మాణాలు ముందుకు సాగడం లేదనే, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే వాదనలు వినిపిస్తున్నాయన్నారు. లబ్ధిదారులకు గ్రామ కార్యదర్శులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తిచేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.

నందిగామలో వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు

నందిగామ ఎంపీడీవో సుమతి

ఉపాధి హామీకి ప్రణాళికలను సిద్ధం చేసుకోండి

ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి

కేశంపేట, నవంబరు 11, ప్రభాతవార్త: 20 26 27 సంవత్సరంలో ఈజీయస్ పథకంలో చేయాల్సిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కేశంపేట మండలం పరిధిలోని నిర్ధావెల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసుకొనుటకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులు, పిజిఎస్ వెజ్ సీకర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు . గ్రామంలో ఉన్న 461 వెజ్ సీకర్స్, కు 1,42,00,00000 వేతనమును మరియు 56,50,00000 మెటీరియల్ ప్రెమెంట్స్ కొరకు 245 పనుల నుండి పనులను గుర్తించి ప్రణాళికలు తయారుచేసి గ్రామపంచాయతీ ఆమోదము తీసుకోవడం జరిగిందని అన్నారు . ఇందులో భాగంగా జల సంచాయి, జనాభాగదారి 2.0 క్రింద కూడా రైతులకు బోర్వెల్, రీఛార్జ్ స్ట్రక్చర్స్ ను ఏర్పాటు చేసుకొనుటకు, హార్టికల్చర్, ఫారం పాండులు, వాళ్లు కట్టలు, మొదలైన పనులు చేపట్టుటకు మండలంలోని అందరూ రైతులు కూడా ఆయా గ్రామ పంచాయతీలలో జరిగే గ్రామసభలలో అనుమతి పొంది వీటిని మంజూరు చేయాలన్నారు ఈ ప్రణాళికలో చేరెందుకు అందరికీ అవకాశం ఉంటుందని అన్నారు.ఈ అవకాశాన్ని ఆయా గ్రామాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నీలకంఠం బాబు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

..రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్
..జగ్గంగూడలోని గురుకుల మైనార్టీ పాఠశాలలో జరిగిన జాతీయ విద్యా దినోత్సవం
..పాల్గొన్న మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ

శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ సూచించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీస్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీనిలో మేడ్చల్ జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి కాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన పని చేసిన సేవలను స్మరించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని భవిషత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వం మైనార్టీల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కష్టపడి చదవాలని వారు సూచించారు. త్వరలో జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలు హర్యానాలో జరుగుతున్నందున ఈ పాఠశాల నుంచి పాల్గొంటున్న ఎండి మస్తాన్‌ను వారు అభినందించారు. వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయంను అందజేశారు. భవిషత్‌లో పాఠశాలకు ఏ సౌకర్యాలు అవసరం ఉన్నా తన సహకారం ఉంటుందని రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీస్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ, ఉపాధ్యాయులు, అదే విధంగ స్థానిక మైనార్టీస్ నాయకులు యూసుఫ్ అలీ, జాఫర్‌షరీఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ, ప్రిన్సిపల్ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరుల దృశ్యం

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం,పాల్గొన్న భక్తజనం దృశ్యం

శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

..జరిగిన ప్రత్యేక పూజలు..పాల్గొన్న భక్తజనం

శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త: శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంకు దాతలు నల్లగొండ శంకర్‌గౌడ్,అనితదేవికగౌడ్, కుటుంబ సభ్యులు తన్విక,తనిశ్విని 11వేల రూపాయలు విరాళంగ అందజేశారు. అదే విధంగా యాస్కి శంకర్‌గౌడ్-లలిత దంపతులు కుటుంబ సభ్యులు 80కిలోల బియ్యంను అందజేశారు. బొడ్డుపల్లి సీనయ్య, మమత దంపతులు, భరద్వాజ్, యామిని, ముత్యాలమ్మ (నల్సార్‌కాలేజ్) 11వందల రూపాయలు అన్నదానంకు విరాళంగ అందజేసినట్లు శామీర్‌పేట గౌడ సంఘం సభ్యులు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి చేయూత నందించిన వారిని సభ్యులు సన్మానించి సత్కరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, పలువురు తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట మల్లన్న దేవాలయంలో యాదవ సంఘం పెద్దలను సన్మానించిన తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎడ్ల నాగేశ్‌యాదవ్,పాల్గొన్న మాజీ ఎంపిపి, మాజీ సర్పంచులు,సంఘం పెద్దలు, సభ్యుల దృశ్యం

తూంకుంట శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయ అభివృద్ధికి సమావేశం

..21మంది ఆలయనిర్వాహణకు
..చేయూతకు ముందుకు..

శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త: తూంకుంట శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) దేవాలయం అభివృద్ధి కోసం తూంకుంట యాదవ సంఘ సభ్యుల సమావేశం జరిగింది. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని శ్రీమల్లన్న దేవాలయంలో యాదవ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. దీనిలో శ్రీమల్లన్న దేవాలయ అభివృద్ధి కోసం, నిత్యపూజలు, కార్యక్రమాల నిర్వాహణ కోసం తూంకుంట గ్రామానికి చెందిన యాదవ సంఘం నుంచి 21మంది అభివృద్ధికి చేయూత నివ్వటానికి ముందుకు వచ్చినందున వారిని అభివృద్ధి కమిటీగా ఏర్పడనున్నారు. మాజీ ప్రజాప్రతినిధులను, సంఘం పెద్దలను పలువురిని తూంకుంట మాజీ సర్పంచు ఎడ్ల నాగేశ్‌యాదవ్ సన్మానించారు. ఆ తరువాత శ్రీమల్లన్న దేవాలయ పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించినట్లు సంబంధితులు పేర్కొన్నారు. ముందుగా శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్నను) యాదవ సంఘం సభ్యులు, సంఘ పెద్దలు దర్శించుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచులు బి.దయాసాగర్‌యాదవ్, ఎడ్ల నాగేశ్‌యాదవ్, యాదవ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే

చేవెళ్ల ,నవంబరు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన బస్సు ప్రమాద ఘటన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే వివరించారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతూ, అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు మరియు నియోజకవర్గంలోని బీటీ రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించాలని కోరినట్లు వివరించారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, రోడ్ల నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. చేవెళ్లలో రహదారి కనెక్టివిటీ బలోపేతం కావడంతో ప్రజలకు, వ్యాపారాలకు కలిగే ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు.

లక్కీ డ్రా లో ఎలక్ట్రిక్ స్కూటీ

శంకర్‌పల్లి, నవంబరు 11, ప్రభాతవార్త: శంకర్ పల్లి పట్టణంలో నిర్వహించిన లక్కీ డ్రాలో కమ్మేట శివకుమార్ విజేతగా నిలిచారు. కేతికేశ్వర మొబైల్ వారు దసరా దీపావళి మొబైల్ కొన్న కస్టమర్లకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విజేతగా నిలిచిన కమ్మేట శివకుమార్ కు ఎలక్ట్రిక్ స్కూటీని అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, పాత్రికేయులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సేవా మార్గంలో స్ఫూర్తి.. రవీందర్

అయ్యప్ప స్వాములకు వంట సామాగ్రి
రవీందర్ సేవలను అభినందిస్తున్న భక్తులు

నందిగామ, నవంబరు 11, ప్రభాతవార్త: కలికాలంలో మానవత్వం మసకబారుతున్న ఈ రోజుల్లో సేవా మార్గాన్ని జీవిత ధ్యేయంగా మార్చుకున్న యువకుడు రవీందర్ ముదిరాజ్ . స్పందించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్నగా భావించిన నందిగామ మండలం నర్సప్పగూడ యువ కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఉపసర్పంచ్ రవీందర్ ముదిరాజ్ శబరిమల మహా పాదయాత్రలో వెళ్తున్న అయ్యప్పలకు రూ.10 వేలు విలువ చేసే వంట సామగ్రిని అందించడం గర్వకారణం. చిన్న వయసు నుండే ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేస్తూ సామాజిక సేవలను కొనసాగిస్తూ ఇతరులను కూడ ఆ మార్గంలో నడిచేలా ప్రేరేపిస్తున్నా రవీందర్ ముదిరాజును గ్రామస్తులు అభినందిస్తున్నారు.

నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ రవీందర్ ముదిరాజ్.

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం కాలనీలోని

సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తాం

కీసర, నవంబరు 11, ప్రభాతవార్త: దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలలోని సమస్యలను ఆమే ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని తెలిపారు.ఎలక్ట్రిసిటి ఫ్లక్యూవేషన్ మార్చడం ట్రాన్స్ ఫార్మర్లకు వంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.సెల్‌ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు.వర్షం నీరు పోవడానికి పైప్‌లైన్ల మరమ్మత్తులు,ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని అదే విదంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్‌లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.పిల్లలు ఆడుకోవడానికి పార్కు,ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహరీ ఏర్పాటు చేస్తామన్నారు.9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని అన్నారు.స్కూల్,బస్తీ దవఖాన ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామని అన్నారు.స్ట్రీట్ లైట్లు,బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.మున్సిపాలిటీ వారు ప్రతి రోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.అంతు కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే పాములు,తేళ్లు రావని సూచించారు.ప్రతి ఇంటిలోకి నీరు వస్తుందని డ్రైనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు.ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక,సెల్ టవర్,ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా ,దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి,మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం ఇండ్లలోని సమస్యలపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

ఎమ్మెల్యేపై నోరుజారితే చూస్తూ ఊరుకోం

ఫరూఖ్‌నగర్ మండలం బిసి సేన ఉపాధ్యక్షురాలు స్రవంతి

షాద్‌నగర్, నవంబరు 11, ప్రభాతవార్త: కొన్ని రోజుల క్రితం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై కొంతమంది బీసీ సేన సభ్యులు విమర్శలు చేసిన విషయం అందరికి తెలిసిన విషయమే. దానికి గాను కాంగ్రెస్ నాయకులు నిన్న కౌంటర్ కూడా చేశారు. బీసీల కొరకు ఎమ్మెల్యే ఒకవైపు పోరాటం చేస్తూ వాళ్లకు సపోర్ట్ చేస్తుంటే ఆయన పై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని ఇంకోసారి ఎమ్మెల్యే పై నోరుజారితే చూస్తూ ఊరుకోం అని తెలిపారు. ఇంతవరకు బాగానే ఉన్న సదరు బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్కా కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ నియమాలు ఉల్లంగించి ఎమ్మెల్యే పై విమర్శలు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా బీసీ సేన కోరకు అహోరాత్రులు కష్టపడుతూ గ్రామ గ్రామనా తిరుగుతూ బీసీలను చైతన్యవంతులుగా చేస్తూ బీసీ సేన కమిటీలు వేస్తూ న్యాయంగా క్రమశిక్షణతో పని చేస్తున్న మేకల వెంకటేష్, జివ్వు సుధాకర్, స్రవంతి వారిపై చర్యలు తీసుకోవడం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయ్ ఇది ఎంతవరకు సబబు అని బీసీ నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బీసీ సేన కొరకు ఎవరు కష్టపడి పని చేస్తున్నారో తెలుసుకొని ఎవరు క్రమశిక్షణ రాహిత్య చర్యలకు పాల్పడుతున్నారని తెలుసుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు, బీసీ నాయకులు కోరుతున్నారు.

స్రవంతి

విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం : ఎడిఇ రాజేష్

చేవెళ్ల, నవంబరు 11, ప్రభాతవార్త: విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే బస్తిబాట ప్రధాన ఉద్దేశం అని చేవెళ్ల విద్యుత్ సబ్ డివిజన్ ఏ డి ఈ రాజేష్ తెలిపారు. మంగళవారం విద్యుత్ సంస్థ చేపట్టిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ ఇంజనీర్ రాజేందర్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మాన్ల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఈ రాజేష్ మాట్లాడుతూ... విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఇండ్ల మధ్య ఇబ్బందిగా ఉన్న స్తంభాలు, విద్యుత్ తీగలు కిందికి వేలాడటం, సరఫరా లో అంతరాయం, హెచ్చుతగ్గులు వంటి సమస్యలు క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి సరిదిద్దుతారన్నారు.

ఆజాద్ సేవలు మరువలేనివి

కొడంగల్ రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా విద్య పట్ల ఆధునీక భావాలు కలిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, సిబ్బందితో కలిసి ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ విద్యా దినోత్సవం స్ఫూర్తిగా విద్యార్థులు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, రాంబాబు, శ్రీనివాస్, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆజాద్ జయంతి

శంకర్‌పల్లి, నవంబరు 11, ప్రభాతవార్త: ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్ అండ్ ఇంపాక్ట్"ఐబిఎస్ కళాశాలలో కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటయోధుడని విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నికీల్ గుండా, భారత్ కుమార్ కక్కిరేని, డా. వినీతా పాండే, ఎల్వినా మెనెజెస్, ప్రొఫెసర్ శైలేంద్ర సింగ్ బిష్ట్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఆటో డి ఒకరు మృతి

ఆమనగల్లు, నవంబరు 11, ప్రభాతవార్త: తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట్ గేట్ సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ఆటో ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ పోలే రాములు (40) అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే ప్రమాదంలో ఆటో డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడడంతో సమీప ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

-మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

అత్తాపూర్ నవంబరు 11, ప్రభాతవార్త : దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పని చేసి విద్యారంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ మండలంలోని శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో సాంస్కృతిక కమిటీ చైర్మెన్ అల్లావలి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ హాజరై మాట్లాడారు..మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయ న చేసిన సేవలను స్మరించుకోవాలని అన్నారు.ఆ మహనీయుడి జయంతినే జాతియ విదా దినోత్సవంగా నవంబరు 11 దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.విద్యారంగంలో అబుల్ కలాం ఆజాద్ అమలు చేసిన వినూత్న సంస్కరణలు దేశంలో విద్యా అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. "ప్రతి ఒక్క బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్య అందాలని మౌ లానా అబుల్ కలాం ఆజాద్ కల అన్ని అది నిజం కావా లని సూచించారు.అనంతరం సమ్మేటివ్-1 పరీక్ష లో ప్రతిభ కనబర్చిన వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. అనంతరం (ఎండిఎం) మధ్యాహ్నభోజనం పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరచా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ శంకర్. ఉపాధ్యా యులు లత, ఆశాజ్యోతి, ముస్తాఫా మరియు విద్యార్థు లు,తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్టలో హోమం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ దంపతులు

కీసరగుట్టలో లక్ష దీపోత్సవం

కీసర,నవంబరు 11, ప్రభాతవార్త: తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.కీసరగుట్ట కీసర వాణి వద్ద భారీ ఎత్తున లక్ష దీపోత్సవానికి ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డిలు ఘనంగా ఏర్పాటు చేశారు.ఉదయం 10 గంటలకు గణపతి హోమంతో,సాయంత్రం లక్ష దీపారాధన ప్రారంభం,గణపతి పల్లకి సేవ పూ.లు జరిగాయి.లక్ష దీపోత్సవాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు కామధేను ఆరాధన,10 గంటలకు హోమం,మద్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాదం,సాయంత్రం 5.30 నిమిషాలకు జ్యోతి ప్రజ్వలన,5.45 నిమిషాలకు దీపోత్సవం ఆరంభం,6 గంటలకు కళ్యాణ మహోత్సవం,6.45 నిమిషాలకు వేదా ఆశీర్వచనం,రాత్రి 7 గంటలకు గురువుల ప్రవచనాలు,7.30 నిమిషాలకు ఆధ్యాత్మిక సంగీతం,8 గంటలకు పల్లకీ సేవ ,ఊరేగింపు,8.30 నిమిషాలకు మహా హరతి,9 గంటలకు మహా ప్రసాదం తదితర కార్యక్రమాలు ఉంటాయని చైర్మన్ నారాయణశర్మ తెలిపారు.

నల్ల బ్యాడీజలు ధరించి నిరసన తెలుపుతున్న గ్రామ రైతులు

లగచర్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

దుద్యాల్, నవంబరు 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో గత సంవత్సరం నవంబర్ 11 న జరిగిన ఘటనపై రైతులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గత సంవత్సరం కలెక్టర్, అధికారులపై దాడి జరిగిందని హకీంపేట్, లగచర్ల, పోలేపల్లి, పులిచెర్లకుంట తాండ, రోటిబండ తాండలకు చెందిన రైతుల ు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు 72 మందిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం జరిగిన సంఘటన వల్ల రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని వికారాబాద్ జిల్లా కలెక్టర్ స్వయంగా నాపై దాడి జరగలేదు, అసలు దాడి అనే పదాన్ని కూడా మీరు వాడకూడదు అని చెప్పినా ప్రభుత్వము రైతులపై కక్షగట్టి అక్రమంగా రైతుల ు, మహిళా రైతుల ు చూడకుండా పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పడం జరిగింది. అందుకే ఈరోజు ఈ ఐదు గ్రామాల ప్రజలకు చీకటి దినోత్సవం అన్నారు. గత సంవత్సరం ఇదే రోజు కరెంటు తీసి ఇంటర్నెట్ సౌకర్యం ఆపేసి మహిళల్ని చిన్నపిల్లల ు చూడకుండా భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని, రైతుల ను భయపెట్టి ఇప్పటివరకు తీసుకున్న భూములకు సైతం సరైన పరిహారం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహణ

దౌల్తాబాద్,నవంబరు 11, ప్రభాతవార్త: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పిహెచ్‌సీలో మంగళవారంరోజు శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని దౌల్తాబాద్ పిహెచ్‌సీ సూపర్‌వైజర్ రఫీ తెల

గిరిజన బాలుర సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వైద్యఅధికారి కారణ్ గౌడ్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మండల వైద్యఅధికారి కారణ్ గౌడ్

కుల్కచర్ల, నవంబరు 11, ప్రభాతవార్త: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల వైద్యఅధికారి కారణ్ గౌడ్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన బాలుర సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. శీతాకాలం అలర్జి సంబంధిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్స్‌పాల్ లక్ష్మికాంత్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ఎఎన్ఎం సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మాజి సర్పంచ్ రాధిక సోమలింగం

కుల్కచర్ల, నవంబరు 11, ప్రభాతవార్త: ఆధ్యాత్మికతతో మానసిన ప్రశాంతత లభిస్తుందని మాజి

భజన మండలి సభ్యులకు సన్మానం చేస్తున్న మాజి సర్పంచ్ రాధిక సోమలింగం

సర్పంచ్ రాధిక సోమలింగం అన్నారు. సోమవారం తన నివాసంలో కార్తీక మాసం పురస్కరించుకొని పిరంపల్లి భక్త ఆంజనేయం మండలి సభ్యులతో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మరో 38 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

మున్సిపాలిటి కమిషనర్ శంకర్‌నాయక్

ఆమనగల్లు, నవంబరు 11, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళు పథకంలో ఆమనగల్లు మున్సిపాలిటికి నూతనంగా మరో 38 ఇండ్లను మంజూరు చేసిందని మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు. మంజూరైన వారికి బుధవారం కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉదయం 11గంటలకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీకి 360 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 38 ఇండ్లు పనులు ప్రారంభించకపోవడంతో వాటి స్థానంలో కొత్త వారికి మంజూరు చేసినట్లు కమిషనర్ వివరించారు. అలాగే కొత్తగా పనులు చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లకు శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

శంకర్‌నాయక్

శివకుమార్‌కు ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్

ఉత్తమ అవార్డు అందుకుంటున్న జపాల శివకుమార్

యాచారం, నవంబరు 11, ప్రభాతవార్త: యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల శివకుమార్ కు ఉత్తమ స్పీకర్ అవార్డు అవార్డు ప్రధానం చేశారు. హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్ఫూర్తి బ్యాచ్ (255) రెండు రోజులపాటు శనివారం, ఆదివారం మోటివేషనల్ ట్రైన్ ది ట్రైనర్" వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జపాల శివకుమార్ ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ బోధనలు చేపడుతూ చురుకుగా పాల్గొని, తన అసాధారణ ప్రదర్శనతో ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సర్టిఫికెట్‌ను ప్రముఖ టాలీవుడ్ నటుడు, నేషనల్ ట్రైనర్, ప్రొడ్యూసర్ కె.వి. ప్రదీప్, ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. మాధవి, నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యుడు శ్యామ్ రథోడ్, అలాగే ఈ బ్యాచ్ ఇన్‌చార్జ్ వాడేకార్ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉచితంగా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి అంశాలపై శిక్షణ అందిస్తూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ముందంజలో ఉంది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. ఈ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణగా అందించి, సమాజ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించనున్నాను అని తెలిపారు. 30 మంది ట్రైనర్లలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రీజియన్ వన్ ప్రెసిడెంట్ జి. రవికుమార్, నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యులు, పాల్గొన్న ట్రైనర్లు అందరూ ఆయనను అభినందించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట, నవంబరు 11, ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామానికి చెందిన గండికోట జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లికంటి బాలయ్య పురుషోత్తం గుమ్మడయ్య నరసింహ బలరాం రామకృష్ణ మహేష్ లింగం శ్రీకాంత్ శేఖర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సివిల్ ఇంజినీరింగ్ ఆధునిక సాంకేతికత సస్టైనబుల్ పద్ధతులు ఎంతో ముఖ్యం

ఎఆర్‌యూపీ యునైటెడ్ కింగ్ డమ్ అసోసియేట్ డైరక్టర్ స్టీఫెన్ హెండ్రి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త: సివిల్ ఇంజినీరింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, సస్టైనబుల్ పద్ధతుల గురించి అవగాహన కల్గి ఉండటం ఎంతో అవసరమని ఎఆర్‌యూపీ యునైటెడ్ కింగ్ డమ్ అసోసియేట్ డైరక్టర్ డాక్టర్ స్టీఫెన్ హెండ్రి అన్నారు. పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో మంగళవారం ఇంజినీరింగ్ అండ్ ఎనేబ్లింగ్ ఇంజినీరింగ్ అంతార్జాతీయ గెస్ట్ లెక్చర్ సదస్సు జరిగింది. ఐజీఎస్ స్టూడెంట్ చాప్టర్ అనురాగ్ యూనివర్శిటీ, సివిల్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా ఇంజనీరింగ్ అండ్ ఎనేబ్లింగ్ ఇంజనీరింగ్ అనే అంశంపై అంతర్జాతీయ గెస్ట్ లెక్చర్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టీఫెన్ హెండ్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాబోదన జరుగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ అధిపతి పల్లవిబద్రీ, డీన్ వి. విజయ్‌కుమార్, రవి బద్రీ, కార్యక్రమ సమన్వయకర్తలుగా పి. ప్రదీప్‌కుమార్, టి.ఎన్‌పీ. చందన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన ఇంజనీరింగ్ అండ్ ఎన్లేబింగ్ ఇంజనీరింగ్ అంతర్జాతీయ గెస్ట్ లెక్చర్ సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న ఎఆర్‌యూపీ అసోసియేట్ డైరక్టర్ స్టీఫెన్ హెండ్రి.

ఆలయ అభివృద్ధికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ రూ.6లక్షలు విరాళం

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని సంత్ సేవాలాల్ మహరాజ్ జగదాంబమాత ఆలయ అభివృద్ధికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి ఆరు లక్షల రూపాయల విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు సందీప్‌రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. విరాళదాత మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో భాగంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్‌నాయక్, కమిటీ సభ్యులు నానావత్ సీతారాంనాయక్, జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి తదితరులు

దళారులకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోకండి

రాజేష్ రెడ్డి రైతులకు సూచన

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

దుద్యాల్, నవంబరు 11, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దుద్యాల్, లగచర్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొ నుగోలు కేంద్రాల ం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, అధికారులు, నాయకులు, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొ నుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దొడ్డు రకం ఏ గ్రేడ్ వరి ధాన్యం మద్దతు ధర క్వింటాల్ రూ.2389 ఉంటుందన్నారు.

ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొ నుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధర ను అందుకోవాలని అన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్ముకొని ఆగం కావొద్దని రాజేష్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సింలు గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్, ఎమ్మార్వో కిషన్, ఏఈవో భావన, యుగంధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, సీతారాం నాయక్, శ్రీశైలం గౌడ్, సత్యనారాయణ, కృష్ణ, ముజీబ్, లస్మయ్య, శ్రీకాంత్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్లు తక్కువగా వాడండి

.... ఎస్సై రవీంద్రనాయక్

కొందుర్గు , నవంబరు 11, ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు స్మార్ట్ ఫోన్లు తక్కువ వాడి ,చదువు బాగా చదవాలని స్థానిక ఎస్సై రవీంద్రనాయక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

మంగళవారం నాడు ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ఆయన ముఖ్య అతిథిడా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లను ఎక్కువగా చూడటం వలన అనేక విధాలుగా నష్టపోతారని ఆయన అన్నారు. ఇంస్టాగ్రామ్‌లో చూసి నష్టపోవద్దని ఆయన కోరారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. స్త్రీలపై బాలికలపై జరుగుతున్న దాడులు గూర్చి అవగాహన కల్పించారు. సంఘ విద్రోహ శక్తుల నుండి ఇలాంటి ఇబ్బంది అయినా మహిళలు బాలికలు 100కు కాల్ చేసి పోలీసుల రక్షణ పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరుప్రఖ్యాతులు తేవాలని ఆయన కోరారు. అలాగే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో రాణించాలని ఆయన కోరారు. ఇంకా సైబర్ నేరగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండేటట్లు విద్యార్థులు తమ తల్లిదండ్రులను చైతన్య పరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక పోలీసులు విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి చెక్ అందజేత

ఎస్‌బిఐ మేనేజర్

యాచారం, నవంబరు 11, ప్రభాతవార్త: ఎస్బిఐ ఖాతాదారు లందరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాచారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాన్యానాయక్ తెలిపారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్‌లో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకాన్ని లబ్ధిదారులైన కేశమోని యాదమ్మకు రెండు లక్షల చెక్కును మేనేజర్ అందజేశారు. యాచారం గ్రామానికి చెందిన కేశముని దశరథ గత కొంత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎస్బిఐ యాచారంలో ఖాతా ఉండి 436 రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించగా ఆయన మృతి చెందిన సందర్భంగా నామినీకి రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. అతి తక్కువ ప్రీమియంతో ఎస్బిఐ జీవన్ జ్యోతి బీమా పథకం ఉందని ఖాతాదారు లందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 1020 రూపాయలు చెల్లిస్తే 20 లక్షల ప్రమాద బీమా ఉంటుందని అందరూ ఈ విషయం దృష్టిలో ఉంచుకొని తక్షణమే బ్యాంకులలో చెల్లించి జీవన్ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర జీవిత బీమా సంస్థల్లో కంటే తక్కువ ప్రేమతో ఈ పథకం ఉందని ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుందని నేడు సమాజంలో జీవన విధానంలో ఎన్నో ఖర్చులు చేస్తున్నాం ఆపదల్లో ఉపయోగపడే ఇలాంటి పథకాన్ని బాధ్యతగా అందరూ తీసుకోవాలన్నారు.

లెబ్ధదారులకు చెక్క అందజేస్తున్న మేనేజర్ మాన్య నాయక్

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

-జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి

ధారూరు, నవంబరు 11, ప్రభాతవార్త: భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని ఉన్న మెథడిస్ట్ క్రిస్టియన్ చర్చి జాతర ం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని క్లిష్ట ప్రాంతాల ం, అలాగే పక్కన ఉన్న కాగ్న నది కాలువ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుమారు 400 మంది పోలీసులతో జాతర బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గురు డిఎస్పీలో, 8 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 32 మంది సబ్ ఇన్స్పెక్టర్లతో జాతర బందోబస్తు నిర్వహిస్తున్నామని చెప్పారు. జాతర ప్రాంగణంలో సీసీ కెమెరాల ం ఏర్పాటు చేశామన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో వచ్చి దర్శించుకొని వెళ్లాలన్నారు. ఆయనతోపాటు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాం, ఎస్సై సున్నం రాఘవేందర్ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జాతర పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



మెథడిస్టు క్రిస్టియన్ జాతరను ప్రారంభిస్తున్న బిషప్

మెథడిస్ట్ క్రిస్టియన్ జాతరను ప్రారంభించిన బిషప్ సిమోన్

ధారూరు, నవంబరు 11, ప్రభాతవార్త: మెథడిస్టు క్రిస్టియన్ జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ధారూర్ మండల పరిధిలోని దోర్నాల ధారూర్ స్టేషన్ గ్రామాల మధ్య కాగ్నా నది పక్కన జాతర వద్ద బిషప్ ఎ.సిమోన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బిషప్‌కు జాతర కమిటీ నిర్వాహకులు, పాస్టర్ లు ఘనస్వాగతం పలికి శాలువాలు, పూలమాలతో సన్మానించారు. యేసు శిలువ వద్ద ప్రార్థన చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి బిష్‌పలు భక్తులకు యేసు క్రీస్తుశాంతి సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు ప్రభువు దీవెనలతో ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు.

కంచే చేను మేసిన చందంగా ఇంటి దొంగల పనేనా..?

నిస్తేజంగా మారిన పోలీస్, నిఘా నేత్రాలు

ట్రాక్టర్ బ్యాటరీ దొంగల జాడేది

నందిగామ, నవంబరు 11, ప్రభాతవార్త: నందిగామ మండలంలో సంచలనం సృష్టించిన వరుస ట్రాక్టర్ల బ్యాటరీల దొంగలు నెల రోజులు కావస్తున్నా పత్తాలేదు. నందిగామ మండలం సిడితండా, నందిగామ గ్రామపంచాయతీ ఆవరణలో నిలిపి ఉంచిన ట్రాక్టర్ల నుండి గత నెల అక్టోబర్ 14 వ తేదీలో ట్రాక్టర్ల నుండి బ్యాటరీ మాయమయ్యాయి. అంతిరెడ్డి గూడ గ్రామాలలో నందిగామ సింగిల్ విండో డైరెక్టర్ రామస్వామి గౌడ్ కు చెందిన ట్రాక్టర్ నుండి బ్యాటరీ దొంగిలించారు. ఈ సంఘటన విషయమై నందిగామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, సిడితండ పంచాయతీ కార్యదర్శి రవీందర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు. గత నాలుగు రోజుల క్రితం నర్సప్పగూడ మహాప్రస్థానంలో ఇనుప సామాగ్రి, పైపులు ఇతరత్రా సామాగ్రిని దొంగిలించినట్లు విశ్వసనీయ సమాచారం. వరుస దొంగతనాలతో జనం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇంటిముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు వాహనాలు నిలిపాలంటేనే వెనకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు స్పందించి చిల్లర దొంగల భరతం పట్టాలని గ్రామీణులు కోరుతున్నారు.

సిడితండాలో ట్రాక్టర్ నుండి బ్యాటరీ మాయమైన దృశ్యం. (ఫైల్)

కలాం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న మెకానిక్ బాబా

ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ఆమనగల్లు, నవంబరు 11, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశంలో విద్యాభివృద్ధికి కలాం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల జెఎసి అధ్యక్షులు అవ్వారి శివలింగం,. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కరీమ్, సంచార జాతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసల పరమేష్, మండల ఉపాధ్యక్షులు సూదిని కొండల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ.సీనియర్ నాయకులు కండె సాయి, పెయింటర్ సంఘం అధ్యక్షులు మహేష్, కలీమ్ఇమ్రాన్.శీను తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ దరఖాస్తుకు మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలి

దోమ, నవంబరు 11, ప్రభాతవార్త : తహసిల్దార్ దరఖాస్తు కోసం మీ సేవా కేంద్రాలలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని దోమ తహసిల్దార్ గోవిందమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులము, ఆదాయము, గ్యాప్ సర్టిపికెట్, నాన్ క్రిమిలెయర్, జనన మరణ దృవపత్రాలు, భూభారతి పోర్టల్, కి సంబంధించిన స్లాట్ బుకింగ్ టిఎం, పిఓబి, డిఎస్ మిస్సింగ్, ఇతర దరఖాస్తుల కోసం మీసేవ కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ప్రైవేటు సిఎస్‌సి లేదా ఇతర ప్రైవేట్ నెట్‌వర్క్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవద్దని తెలిపారు. మండల ప్రజలు ఈ విషయంపై గమనించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

వలస కార్మికుడు దారుణ హత్య

కొత్తూరు, నవంబరు 11, ప్రభాతవార్త : కొత్తూరు మున్సిపల్ పరిధిలోని మెయిన్టేజ్ కాలనీలో వలస కార్మికుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల సమాచారం ప్రకారం సోమవారం అర్ధరాత్రి సమయంలో కొత్తూరు వెంటేజ్ కాలనీ పరిధిలో దారుణ హత్య జరిగింది. సద్దాం ఫిర్యాదు మేరకు, బాధితుడు సద్దాం (వయసు 31 సంవత్సరాలు), వృత్తి టైల్స్ వర్కర్, స్వస్థలం బీహార్ రాష్ట్రం, ప్రస్తుతం కొత్తూరులో టైల్స్ పనులు చేస్తూ ఉంటున్నాడు. అతనితో పాటు అతని సడ్డకుడు షంషుల్ (వయసు 30 సంవత్సరాలు), వృత్తి టైల్స్ వర్కర్, బీహార్ రాష్ట్రానికి చెందినవాడు కూడా అదే ఇంట్లో పనిచేస్తూ ఉన్నాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సద్దాం పై రాయి (బండరాయి)తో దాడి చేసి చంపినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు కొత్తూరు పోలీసులు పేర్కొన్నారు.

ట్రస్మా షాద్‌నగర్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

షాద్‌నగర్ టౌన్, నవంబరు 11, ప్రభాతవార్త : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ట్రస్మా షాద్‌నగర్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాద్‌నగర్ పట్టణానికి చందిన 46 ప్రైవేట్ స్కూల్స్ గాను నిన్న సాయత్రం జరిగిన సమావేశం లో మానేజ్మెంట్ అండ్ ప్రిన్సిపాల్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సలహాదారు ఎన్. కె రాజేంద్ర ప్రసాద్ డీవీఎన్ స్వామి సమక్షంలో అధ్యక్షుడిగా కె. వంశీ కృష్ణ కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్, ఉపాధ్యక్షుడిగా రిజ్వాన్ ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్, జనరల్ సెక్రటరీగా పి. ఆనంద్ శ్రీ చైతన్య స్కూల్, ట్రెజరర్‌గా స్వాతిరెడ్డి శ్రీ కాకతీయ హై స్కూల్, జాయింట్ సెక్రటరీగా భీమ్ శంకర్ విశ్వశాంతి హై స్కూల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ప్రణీత్ నవజ్యోతి హై స్కూల్, రాజన్ ఓంకార్ హై స్కూల్, రవి ప్రకాష్ వివేకానంద గర్ల్స్ హై స్కూల్ ఎన్నుకున్నారు.

ట్రస్మా నూతన కమిటీ

క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు

బర్క కృష్ణ నూతన జిల్లా కోర్ కమిటీ ఎన్నిక

షాద్‌నగర్ టౌన్, నవంబరు 11, ప్రభాతవార్త : బిసి సేన సంఘంలో ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకునేందుకు జిల్లా కోర్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ప్రకటించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలో బిసి సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య సమావేశానికి పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కోర్ కమిటీ సభ్యులుగా సదర్ శ్రీనివాస్, మచ్చ పోతుల వరప్రసాద్, ప్యాట జయ, బూషం నరేష్, న్యాయవాది చీపిరి చంద్రశేఖర్, చేన్న బలరాజ్ ఎంపికయ్యారు. సంఘంలో ఎవరైనా క్రమశిక్షణ తప్పితే వారిపై చర్యలు తీసుకున్నందుకు సభ్యులకు పూర్తి అధికారం కలిపిస్తున్నట్లు బర్కత్ కృష్ణ విడుదల చేసిన ప్రకటనలు పేర్కొన్నారు.

బిసిసేన జిల్లా కోర్ కమిటీ

రాజశేఖర్ గౌడ్ మరణం